# మొదటి పాఠం
# الدرس الأول

## అజ్ఞాన కాలంలో అరబ్ స్థితి
## حالة العرب قبل البعثة

అరబ్బుల్లో బహుదైవారాధనే ఒక ప్రసిద్ధి చెందిన ధర్మంగా ఉండింది. సత్య ధర్మానికి వ్యతిరేకంగా ఉన్న ఈ బహుదైవారాధన (షిర్క్)ను వారు పాటించినందువలన వారి ఆ కాలమును "అజ్ఞానకాలం" అనబడింది. అల్లాహ్ ను గాక, వారు పూజించే దేవతల్లో ప్రసిద్ధి చెందినవి: 'లాత్', 'ఉజ్జా', 'మనాత్', మరియు 'హుబుల్'. అరబ్బుల మధ్య యూదమతాన్ని, క్రైస్తవ మతాన్ని అవలంబించినవారు మరియు పార్శీలు కూడా ఉండిరి. వారందరి మధ్య కొందరు ప్రవక్త ఇబ్రాహీం అలైహిస్సలాం యొక్క 'దీనె హనీఫ్' (బహుదైవారాధనకు అతీతంగా సవ్యమైన ధర్మం)పై స్థిరంగా ఉన్నవారు కూడా ఉండిరి.

**ఇక వారి ఆర్థిక జీవితం అంటే:** ఎడారివాసుల) అనాగరికుల (పూర్తి ఆధారం పశుసంపద ,వాటిని మేపుటయే ఉండినది .నాగరికతలో ఉన్నవారి ఆధారం వ్యవసాయం ,వ్యాపారంపై ఉండినది .ఇస్లాం ధర్మ జ్యోతి ప్రకాశించేకి కొంచం ముందు' మక్కా 'అరబ్ ద్వీపంలో ఒక పెద్ద వ్యాపార కేంద్రంగా పేరుగాంచింది .మదీనా ,తాయిఫ్ మరియు ఇతర కొన్ని ప్రాంతాల్లో కూడా నాగరికత ఉండినది .

**సామాజిక వ్యవస్థ:** అన్యాయం విపరీతంగా వ్యాపించి యుండింది .బలహీనులకు ఎలాంటి హక్కు లేకపోవడం ,ఆడ బిడ్డలను సజీవ సమాధి చేయడం ,మానభంగాలకు పాల్పడడం ,బలహీనుల హక్కు బలవంతుడు కాజేయడం ,హద్దు లేకుండా భార్యలను ఉంచుకోవడం ,వ్యభిచారం సర్వ సామాన్యం అయ్యుండినది .తుచ్ఛమైన కారణాలపై సంవత్సరాల తరబడి తెగల్లో అంతర్ యుద్ధం జరిగేది .ఒకప్పుడు ఒక తెగకు సంబంధించిన సంతానంలో కూడా ఈ యుద్ధాలు జరిగేవి .

ఇది ఇస్లాంకు ముందు అరబ్ సంక్షిప్త స్వరూపం.

## ఇబ్ను జబీహైన్
## ابن الذبيحين

అబ్దుల్ ముత్తలిబ్ –ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తాత– అధిక ధన, సంతానం గలవారని ఖురైష్ అతన్ని చాలా గౌరవించేవారు. ఒకప్పుడు అతను 'అల్లాహ్ పది మగ సంతానం ప్రసాదిస్తే అందులో ఒకరిని దేవతలకు బలిస్తాన'ని అతను మ్రొక్కుకున్నాడు. అతని కోరిక నెరవేరింది. పది మంది మగ సంతానం కలిగారు. అందులో ఒకరు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తండ్రి అబ్దుల్లాహ్. అబ్దుల్ ముత్తలిబ్ తన మ్రొక్కుబడిని పూర్తి చేయదలుచుకున్నపుడు, ఖురైష్ అతని ముందుకు వచ్చి ఇది ప్రజలలో ఒక ఆచారముగా అయిపోతుందన్న భయంతో అతనికి అడ్డుపడి, పది ఒంటెల మరియు అబ్దుల్లాహ్ మధ్య చీటి (పాచిక) వేసి పది ఒంటెలను అబ్దుల్లాహ్ కు బదులుగా బలిదానమివ్వాలి, ఒక వేళ చీటి అబ్దుల్లాహ్ పేరున వస్తే, మళ్ళీ పది ఒంటెలను పెంచాలని ఏకీభవించారు. ఈ విధంగా చీటి వేశారు. కాని ప్రతి సారి అబ్దుల్లాహ్ పేరే వచ్చేది. పదవసారి అనగ వంద ఒంటెలు ఒకవైపు అబ్దుల్లాహ్ ఒక వైపు ఉండగా ఒంటెల పేరున చీటి వెళ్ళింది. అప్పుడు అబ్దుల్ ముత్తలిబ్ ఒంటెలను బలి ఇచ్చాడు.

అబ్దుల్ ముత్తలిబ్ కు మొదటి నుండి ఇతర సంతానముకన్నా అబ్దుల్లాహ్ యే హృదయానికి అతి చేరువుగా ఉండి, అతడ్ని చాలా ప్రేమగా చూసుకునేవారు, ప్రత్యేకంగా ఈ బలిదానము యొక్క సంఘటన తర్వాత. అతను పెరిగి, పెండ్లీడుకు చేరిన తర్వాత అతని తండ్రి జుహ్రా కుటుంబానికి చెందిన ఆమిన బిన్తె వహబ్ తో అతని వివాహం చేశాడు. అబ్దుల్లాహ్ వైవాహిక జీవితం గడుపుతూ ఆమిన మూడు నెలల గర్భములో ముహమ్మదును మోస్తుండగా ఒకసారి వ్యాపార బృందముతో సిరియా దేశం వైపు వెళ్ళాడు. తిరిగి వస్తుండగా దారిలోనే ఒక వ్యాధికి గుర్రై మదీనలో నజ్జార్ వంశానికి చెందిన తన మేన మామల వద్ద ఆగిపోయాడు. కొన్ని రోజుల తర్వాత అక్కడే మరణించాడు. అంతిమ క్రియలు అక్కడే జరిగాయి.

ఇటు ఆమిన నెలలు నిండినవి, సోమవారం రోజున ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మించారు. కాని నిర్ణీత తారీకు మరియు నెల ప్రస్తావన రాలేదు. రబీఉల్ అవ్వల్ మాసం తొమ్మిదవ తారీకు అని చెప్పబడింది. అదే నెల 12 అనీ ఉంది. అలాగే రమజాను నెల అని కూడా అనబడింది. తదితర అభిప్రాయాలు కూడా ఉన్నాయి. కాని అది క్రీ.శ. ప్రకారం 571వ సంవత్సరం అన్నది నిజం. అదే సంవత్సరాన్ని ఆముల్ ఫీల్ (ఏనుగుల సంవత్సరం) అని అంటారు.